# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 18 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 197 పేజీలు 09 వెల : 6/-


**బీజెపి, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతోనే బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు**

ఓటమి తప్పదనే భయంతోనే ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టలేదు

తెలంగాణకు బిజెపితో ఒరిగిందేమీ లేదు

విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు




5లో..

**కల్యాణం.. కమనీయం..**

- ఖండేరాయ-మాండాలమ్మ కళ్యాణ మహోత్సవం
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు



7లో..



## సీఈసీగా జ్ఞానేశ్ కుమార్..

- రాష్ట్రపతి ఆమోదంతో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్
- ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషి నియామకం
- సుప్రీం తీర్పు వచ్చేవరకు ఆగండి : కాంగ్రెస్

**న్యూఢిల్లీ:** భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామ కానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా సీఈసీ నియామక తగదని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఆగమని కాంగ్రెస్ పార్టీ నేతలు అభిషేక్ మను సింఘ్వి, అజరు మాకెన్ మీడియాకు వివరించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో భేటీ అనంతరం నూతన సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గు చూపింది. స్వల్పవ్యవధిలోనే నూతన సీఈసీ నియామకానికి ఆమోదముద్ర వేయటం గమనార్హం.

కేరళ కేడర్‌కు చెందిన జ్ఞానేశ్ కుమార్ ప్రస్థానం : జ్ఞానేశ్ కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. అంతకుముందు ఆయన హెూం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తోసహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హెూం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు. 2029 జనవరి 26 వరకూ ఆయన సీఈసీగా కొనసాగనున్నారు. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగియనుంది.

# అర్హులందరికీ రేషన్‌కార్డులు

## ఎలక్షన్ కోడ్ లేని జిల్లాల్లో ఇచ్చేయండి.. పౌరసరఫరాలశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

- వచ్చే మూడునెలలు అప్రమత్తంగా ఉండండి
- ప్రణాళిక ప్రకారమే పంటలకు నీటి సరఫరా చేయాలి
- టెలిమెట్రీ ద్వారానే ఏపీ, తెలంగాణ నీటి వాటాల లెక్కింపు
- సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాల్లో వెంటనే కార్డులు ఇచ్చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన వెంటనే ఇతర జిల్లాల్లోనూ సత్వరం రేషన్‌కార్డుల జారీకి ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, కులగణన సందర్భంగా ఇచ్చిన సమాచారం, గ్రామ సభలు, మీ-సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ వేగంగా పరిశీలించే ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. సోమవారంనాడిక్కడి కమాండ్ కంట్రోల్ రూంలో పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశ మిచ్చినప్పటికీ, మీ-సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డుల కోసం ఎందుకు రద్దీ ఉంటుందని ఆయన అధికారుల్ని ప్రశ్నించారు. దీనిపై వారు స్పందిస్తూ దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయనీ, అందువల్లే రద్దీ ఎక్కువగా ఉంటున్నదని వివరణ ఇచ్చారు. దరఖాస్తులు వచ్చిన వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ఆయన పరిశీలించారు.

### వచ్చే మూడునెలలు అప్రమత్తంగా ఉండండి

రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ ఇబ్బందులు ఎక్కువగా వస్తాయనీ, వాటన్నింటినీ ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంటలకు నీటి విడుదల విషయంలో జిల్లా కలెక్టర్లే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. పంటల్ని, రైతుల్ని కాపాడాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. నీటి పారుదల శాఖ ఉన్నతాధి కారులు వచ్చే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించి, దానికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లోని నీటి నిల్వలు, వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్న నీటిని ప్రణాళికా బద్ధంగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు.




## కులసంఘాల భూముల్లో నిర్మాణాలొద్దు

**శేరిలింగంపల్లిలోని కమ్మ, వెలమ, విశ్వబలిజ, కాపు సంఘాలకు కేటాయించిన భూములపై హైకోర్టు ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కమ్యూనిటీ భవనాలకు భూకేటాయింపులు జరపడంపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ, వీటితో పాటు ఇకపై ఎలాంటి నిర్మాణా లు చేపట్టారాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కా పు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం క మ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూ మిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వి నాయక్‌రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చే శారు. దీనిపై తాత్కా లిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.




## జనసంద్రంగా పెద్దగట్టు జాతర

- పెద్దగట్టుకు పోటెత్తిన భక్త జనం
- 6 లక్షల మందికిపైగా వచ్చారని అంచనా
- నైవేద్యం, జీవాల బలితో తల్లులకు మొక్కు
- స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఉత్తమ్
- సంప్రదాయాల పరిరక్షణకు కృషి : మంత్రి ఉత్తమ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు. సోమవారం జాతర పరిసర ప్రాంతాలన్నీ జనంతో కిటకిటలాడాయి. ఆదివారం అర్ధరాత్రి మాఘ పౌర్ణమి సందర్భంగా సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి దేవరపెట్టెను తీసుకుని పెద్దగట్టుకు చేర్చారు. ఆ ఘట్టంతో జాతర ప్రారంభమైంది. రెండో రోజు సోమవారం సౌడమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ విగ్రహాలను పూజించారు. ప్రత్యేకంగా బోనాలు వండి నైవేద్యం సమర్పించి సౌడమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. పెద్దసంఖ్యలో జీవాలను దేవతలకు బలిచ్చారు. మహిళలు తలపై గంపలు పెట్టుకుని నృత్యాలు చేస్తూ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. యాదవులు గజ్జెల లాగులు ధరించి, కటారీ విన్యాసాలతో భేరీలు మోగిస్తూ ఓ లింగా అంటూ నామస్మరణ చేశారు. మహిళలు పూనకాలతో ఊగిపోయారు. గుట్టపై నుంచి ఎటు చూసినా ఐదు కి.మీ. వరకు భక్తుల టెంట్లు, గుడారాలే కనిపించాయి. 6 లక్షల మందికి పైగా భక్తులు స్వామిని దర్శించుకున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు.

నేడు పెద్దగట్టులో చంద్రపట్నం.. : లింగమంతులస్వామి జాతర మూడో రోజైన మంగళవారం ఉదయం చంద్రపట్నం వేస్తారు. యాచకులతో కలిసి రాజులు, పూజారులు గుడి ప్రాంగణంలో చంద్రపట్నం వేసి భైరవునికి పోలు రాస్తారు. ఆదివారం అర్ధరాత్రి కేసారం గ్రామం నుంచి వచ్చిన ఎడ్ల బండ్లేకాక వివిధ వాహనాలు ప్రత్యేక పూజల అనంతరం కేసారానికి తిరుగు ప్రయాణ మవుతాయి. రాష్ట్రంలో సమ్మక్క-సారక్క జాతర తర్వాత దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతరకు అంతటి ప్రాశస్త్యం ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సంప్రదాయాల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సోమ వారం పెద్దగట్టు జాతరకు వెళ్లిన ఉత్తమ్.. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి భేరీ మోగించి.. లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. 16వ శతాబ్దంలో మొదలైన ఈ జాతర పురాతన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని ఉత్తమ్ అన్నారు. జాతర ఏర్పాట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి రూ.5 కోట్లను కేటాయించారని చెప్పారు. ఈ జాతరకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఛత్తీసగఢ్, మహారాష్ట్ర నుంచి 30 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని వెల్లడించారు. లింగమంతులస్వామిని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
18-02-2025


# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బెంజర్ గంగారాం,రజాక్,ప్రసాద్ ,రవిశంకర్ గౌడ్,శంకర్ గౌడ్,నరేష్ కుమార్,ప్రవీణ్ కుమార్ జాదవ్, అహమ్మద్,సాగర్, నాసిర్, జక్కు సంజు పటేల్,మహేందర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిరి లేఖలు పుస్తకాన్ని అభినందించిన డిఈవో

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిర్పూర్ విద్యార్థులు రచించిన లేఖలు సంకలనం సిరిలేఖలు పుస్తకానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ అభినందించారు. నాడు ఈ పుస్తకానికి ముందు మాటను అభినందన పూర్వకంగా డీఈవో పుస్తక సంపాదకుడు డాక్టర్ల కాసర్ల నరేష్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ ను, ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సిరి లేఖలు పుస్తకం త్వరలో విడుదల కానున్నదని వెల్లడించారు.

# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను సిహెచ్ కొండూరులో ఘనంగా నిర్వహించారు.కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు, శ్రీ రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించి అన్ని రంగాల్లో రాష్ట్రాన్నిఅభివృద్ధి పథంలో నడిపించిన మహనీయుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని వారు కొనియాడారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు ఉండాలని ఆకాంక్షిస్తు అర్చన నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు ఆయనకు మద్దతుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ మాజీ సర్పంచ్ దేవదాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే. గణేష్, ఎం.సాయి, ఎం.నరేష్, షాదుల్లా, బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు దేవిదాస్, బీసీ సెల్ అధ్యక్షులు భోగన్న, మైనార్టీ అధ్యక్షులు మహబూబ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎస్. నరేష్, వివిధ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిగాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా శాలువాతో సన్మానించి పూల మొక్కను బహుకరించారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకుంటూ త్వరలో తిరిగి ముఖ్య మంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికి బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పట్టుబడినషేక్ జలాల్, బహిరంగంగా మద్యం సేవిస్తూ పట్టు బడిన మరో వ్యక్తిని సోమవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న త్యాగాల వారసత్వాన్ని కొనసాగిద్దాం

**కామ్రేడ్ రామచందర్, రమ**
**సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్**
**రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





కామ్రేడ్ కర్నాటి యాదగిరి అన్న త్యాగాల వారసత్వాన్ని కొనసాగిద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఆదర్శ కమ్యూనిస్టు, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి సంతాప సభను పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగింది. ముందుగా పార్టీ శ్రేణులు కామ్రేడ్ యాదగిరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు.ఈ సంతాప సభకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమా ల కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా వచ్చిన సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే. జీ. రామచందర్, కే.రమ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా త్యజించి, జీవితాంతం విప్లవోద్య మమే జీవితంగా, ఆదర్శ వంతంగా బ్రతికిన కామ్రేడ్ యాదగి రన్న కమ్యూనిస్టు శ్రేణులకు ఆదర్శమన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, దాదాపు 33 ఏళ్లుగా ఉమ్మడి జిల్లా కార్య దర్శిగా నాలుగు దశాబ్దాలకు పైగా జిల్లా కార్యదర్శిగా పని చేశార న్నారు. అలుపెరుగని, చెక్కుచెదరని దృఢవిశ్వాసంతో ప్రజా పంథా రాజకీయ అవగాహన వెనుక నిలబడ్డ కామ్రేడ్ యాదగిరన్న అంకిత భావ జీవితం ఎంతో ఆదర్శవంత మైందన్నారు. జీవితాంతం ఆదర్శంగా నిలిచి, మరణించిన తర్వాత కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తమ శరీరాన్ని, మరొకరి చూపు కోసం తన నేత్రాలను దానం చేశారన్నారు. కామ్రేడ్ యాదగిరన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర వహించాడన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పార్టీ నిర్ణయం మేరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలివేసి, రహస్య జీవితానికి వెళ్ళాడన్నారు. ఉద్యమమే వృత్తిగా, ప్రవృత్తిగా ఆదర్శ కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ కర్నాటి యాదగిరన్నకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదన్నారు. కామ్రేడ్ యాదగిరన్న త్యాగ పూరిత ధైర్య సాహసాల జీవితాన్ని గుర్తు చేసుకొని, ఆ త్యాగాల తరపు వారసత్వాన్ని నిలుపుటకు కృషి చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. అరుణోదయ కళాకారులు తమ పాటలతో నివాళి అర్పించారు. ఈ సంతాప సభలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. నరేందర్,పి. రామకృష్ణ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం, బోధన్ డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు గంగాధర్, ముత్తెన్న, సాయన్న, మల్లేష్, సురేష్, కిషన్, సత్తెక్క, డి. కిషన్, రమేష్, మురళి, వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు, రైతులు, రైతుకూలీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా : నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టుల వరుస మరణాలు బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఒత్తిడులు తగ్గించుకుంటు జర్నలిస్టులు ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత తొలిసారిగా నిజామాబాద్ లో పర్యటించిన అరవింద్ ను జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. సుభాష్ నగర్ లోని తన నివాసంలో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి పనులు, తదితర అంశాలపైచర్చించారు. ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరుస మరణాలు బాధాకర మన్నారు. అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఆపద సమయంలో బీజేపీ నాయకులకు ఆదుకుంటున్నానని, ఫౌండేషన్ సేవలకు జర్నలిస్టులకు వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ కార్యకలాపాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఎంపీ ని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్, సీనియర్ జర్నలిస్టులు ప్రమోద్, ప్రసాద్, శ్రీనివాస్, దేవీదాస్, సుదర్శన్, ఆంజనేయులు, అహ్మద్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన జరిపిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం మెండోరా మండలం పోచంపాడ్ లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కు చెందిన స్థలాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా పాలనాధి కారి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతా వరణం అంశాలను పరిశీలించారు.25 ఎకరాల స్థలం అవసరం ఉన్నందున, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని మెండోరా తహసీల్దార్ సి.సంతోష్ రెడ్డిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్.ఐ వేణుగోపాల్, సర్వేయర్ మమత,సంబంధిత అధికారులు ఉన్నారు.

# లంబాడీల ఆరాధ్య దేవతల విగ్రహాల ప్రతిష్టాపన

**నేరల్ తండా నుండి పెద్దఎత్తున బయలుదేరిన లంబాడీలు**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



మోతిలాల్ మహారాజ్ గారి ఆహ్వానం మేరకు బయలు దేరిన నేరల్ తాండ వాసులు దొంగల చేలిమి తాండ గ్రామం నర్మేటా మండల్ జనగామ జిల్లా గారు స్థానిక పూజారి మహా రాజ్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన హెూమం 17.18.19 తేదీ లో సోమవారం, మంగళ వారం, బుద వారం మూడు రోజులు పూజా కార్యక్రమాలు జరుగును. కనుక అమ్మ వారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపుచేసారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమ్మా వారి సేవా లో పాల్గొన్నా మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్ గారు జగదీష్ గారు రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.ఇదే పత్రిక బావించి అమ్మా వారి సేవా లో అందరు ప్రజలు పాల్గొని విజయవంతంగా పూర్తి చేయాలనీ వారు తెలిపారు.



# కేంద్ర బడ్జెట్లో సవరణలు చేయాలని 18,19న జిల్లాలో వామపక్షాల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కేంద్ర బడ్జెట్లో సవరణలు చేపట్టాలని 18, 19 తేదీలలో జిల్లాలో వామపక్షాల నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్పొరేట్ కంపెనీలకు దారులకు అనుకూలంగా కేటాయింపులు చేయటాన్ని నిరసిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్లో కేటాయింపులను పెంచాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కూలీ రేట్ల పెంపుదలతో పాటు బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లను కేటాయించాలని, దేశంలో అత్యంత సంపన్నుల పైన నాలుగు శాతం పన్నులను విధించాలని, స్కీమ్ వర్కర్ల పైన కేటాయింపులను పెంచి కనీస వేతనాలను అమలు జరపాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం నిధులను కేటాయించకపోగా నిజాంబాద్ జిల్లా కేటాయించిన పసుపు బోర్డుకు కానీ రైల్వే మార్గాల ఏర్పాటుకు కానీ ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం, దాని కొరకు ఈ ప్రాంతాల నుండి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు నోరు మెదపకపోవడం శోచనీయమని, ఇప్పటికైనా బడ్జెట్లో కేటాయింపులను పెంచి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రజల తిరస్కారానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట్ రాములు, సిపిఐ నాయకులు రఘురాం, న్యూ డెమోక్రసీ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
18-02-2025


## బిఆర్ఎస్ భవన్‌లో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు





### తెలంగాణ తల్లికి నివాళి, హరితహారం, రక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజును పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గారి ఆదేశానుసారం భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో ముందుగా మొక్కలను నాటారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. తదనంతరం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సుదాం రవి చందర్, సత్య ప్రకాష్, కొత్తూర్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు చింతకాయల రాజు, ఇమ్రాన్ షెహజాద్, ఫహీం ఖురేషి, మాకు రవి, సురేష్, ఎండల ప్రసాద్, డివిజన్ ఇంచార్జ్ లు కార్యకర్తలు తదితరులు కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో వైశ్య కుల గురువు శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హలదీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసనములతో మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గొప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

## మంగల్ పహాడ్‌లో బాలత్రిపుర సుందరిదేవి ఆలయ వార్షికోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగల్పహాడ్ గ్రామంలో గల బాలాత్రిపుర సుందరి దేవి రెండవ ఆలయ ద్వితియ వార్షికోత్సవాన్ని సోమవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించారు. ఈసందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ పంచామృత ఫలరసాలతో అభిషేకం,అమ్మవారికి విశేషాలంకరణ ధ్వజారోహణం నిర్వహించారు. మండప దేవత ఆరాధన కలశాభిషేకం,లలితాహెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సనాతన కాలంలోని ఆలయాన్ని పునర్నిర్మానం చేపట్టడం అభినందనీయమని ఆఅమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు కోరారు. ఏటా ఆలయ వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్,మాజీ ఎంపీటీసీ వనజనాగరాజ్, మాజీ ఎంపిటిసి బుడ్డపోశెట్టి, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, సురేష్ గౌడ్, గ్రామస్తులు, గ్రామపెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## ఎడపల్లి బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





మాజీ ముఖ్యమంత్రి, బిఆరెస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎడపల్లి మండల బిఆరెస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండల కేంద్రంలోని గోవింద్ పూర్ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజి ఎంపీపీ శ్రీనివాస్,మాజి బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని మరోసారి రాష్ట్రానికి సిఎం కావాలని బిఆర్ఎస్ నాయకులు ఆకాంక్షిస్తూ కేసిఆర్ పేర అర్చన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు తిరిగి కేసిఆర్ నాయకత్వాన్నే కోరుకుంటు న్నారని, తిరిగి కేసిఆర్ రాష్ట్రానికి ముఖ్య మంత్రి కావాలని వారు ఆకాంక్షించారు. ప్రత్యేక తెలంగాణ సాధకుడు,అపర భగీరథుడు మాజీ సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించామన్నారు. కేసీఆర్ వంద సంవత్సరాలు ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొండెంగల శ్రీనివాస్, మండల అధ్యక్షులు శ్రీరామ్, బాబా, రవిందర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మహబూబ్, నిజాం, ఆకుల శ్రీనివాస్, నాగరాజు,మేషక్ రాజు, సురేష్ గౌడ్, ఇస్త్రారీ, మోహన్, సంతోష్, సురేష్,కారం స్వామి బాబర్,తదితరులు పాల్గొన్నారు.

## తన భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తమ భూమిని కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు రమేష్, గజ్జల గంగమణిలు తమ ఆవేదనను వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామ శివారులో 1292 సర్వేనెంబర్ లో గల తమ 11 గుంటల భూమిని గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారని వారు ఆరోపించారు. భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా కంచె వేసుకున్నారని,దీనిపై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని, ఎక్కడికి వెళ్లినా నన్నెవరూ ఏం చేయలేరని అన్నారు. తమకు అతని నుంచి ప్రాణహాని ఉందని,ఉన్నతాధికారులు ఇకనైనా చొరవ తీసుకొని శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

## మాజీ సీఎం కేసీఆర్ కు బర్త్ డే విషెస్ తెలిపిన జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామా బాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదు లోని ఆయన నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే బహుకరించారు. ప్రజల నాయకునిగా పేరు పొందిన కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ ఉద్యమ రథసారథి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా సదశివానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గడిల భాస్కర్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, బుచ్చయ్య, సాయ గౌడ్, రాంరెడ్డి, అల్తాఫ్, నర్సింలు, ఉమర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



టైప్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో తెలంగాణఉద్యమ రథసారథి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు ఆశ మహేష్ మాట్లాడుతూ.. మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మన రాష్ట్రంలో అన్ని సబ్బండ వర్గాలకు అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంగ మోహన్, యూనిస్, రాకేష్, యాదగిరి, రహీం, శ్రీనివాస్ గౌడ్, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, భూపతి, బీరయ్య, గణేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనాలో ఏక్స్ జడ్పీటీసీ కుమారుడు జవహర్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

భూంపల్లి గ్రామంలో శ్రీ అంబరిశ్వర విగ్రహ ప్రతిష్టాపన సదాశివనగర్ మండలం బొంపల్లి గ్రామంలో శ్రీ ఆంబరిశ్వర శివపంచయతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో వర్ని కి చెందిన ఏక్స్ కాంగ్రెస్ జడ్పీటీసీ కుమారుడు జవహర్ సింగ్ పూజారి శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు. రానున్న రోజులలో ఇక్కడ భక్తులచే శివ నామ స్మరణతో ఈ ప్రాంతం విరజల్లుతుందని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కు చెందిన కాంగ్రెస్ నాయకులు డా. ఆర్ గోపాలమిత్ర ప్రవీణ్, నాగరాజు, సునీల్ పాల్గొన్నారు.

## బ్లూ బెల్స్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం






పిట్లం మండల కేంద్రంలోని స్థానిక బ్లూ బెల్స్ పాఠశాలలో ఆదివారం నాడు పాఠశాల 24 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు హాజరయ్యారు . అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు మాట్లాడుతూ ఒక గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు ఒక నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి ని అభినందించారు . ఎంతోమంది విద్యార్థులు పాఠశాలలో చదివి మంచి ప్రతిభవంతులుగా తయారయ్యారు అని అన్నారు. అనంతరం పలు రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి ఎమ్మెల్యేకి జ్ఞాపిక అందజేసి సన్మానించారు అనంతరం విద్యార్థులు చేసిన సాంప్రదాయ నృత్యాలు డాన్సులు అందర్నీ అలరించాయి ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి, ఎంఈఓ దేవి సింగ్, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని బాలురు ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది విద్యార్థులు ఎటువంటి బయందనాలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవి సింగ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశి రెడ్డి, జోన్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, సభ్యులు రాజ్ కుమార్, చంద్రశేఖర్ ఉపాధ్యాయులు ప్రమోద్, సంతోష్ రెడ్డి, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
18-02-2025


# ఆహార కల్తీ మహమ్మారి పై అంగన్వాడి కేంద్రాల్లో చైతన్య సదస్సు





## విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను ఆహ్వానించాలి

## తల్లిదండ్రులలో అవగాహన కల్పించిన వినియోదారుల రూరల్ డివిజన్ కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ జక్రాన్ పల్లి

ఇందూరు వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆహార కల్తీ మహమ్మారిపై అంగన్వాడి కేంద్రాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.నిజామాబాద్ జిల్లా రూరల్ డివిజన్ అధ్యక్షుడు యాటకార్ల దేవేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వి. ఎన్. వర్మ ఆద్వర్యంలో పడ్కల్ అంగ న్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ, అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశము పై చైతన్య సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.., ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్యవంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పులు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడం, క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. అనంతరం జక్రాన్ పల్లి మండల తహసిల్దార్ డీ. కిరణ్మయితో కలిసిన వినియోగదారుల ప్రతినిధులు విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు. ఈ క్రమంలో తహసిల్దార్ డీ. కిరణ్మయి మాట్లాడుతూ గ్రామస్థాయి లో ఆహార కల్తీ పై చైతన్య సదస్సులు అవసరమని, ఈ కార్యక్రమాలు చేపడుతున్న వినియోగ దారుల ప్రతినిధులను అభినందించారు. విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను తప్పనిసరిగా నియమిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతున్నదని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్ పై ముద్రించాలని తెలిపారు. కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్, గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్ల రాణి అంగన్వాడి టీచర్, శోభ, అంగన్వాడి వెల్పర్స్, విద్యార్థులు, బాలింతలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని వంట నూనెలు, కందిపప్పు, ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వ లలో జాగ్రత్తల పై నేడు జక్రానపల్లి లోని రెండు సెంటర్లు హుస్నాబాద్ గల్లీలో రెండు, పడ్కాల్ లలో అంగన్వాడీ కార్యకర్తలను చైతన్యపరిచారు .

# ఆపద మిత్ర వాలంటీర్లకు ఫైర్ ఫైటింగ్‌పై అవగాహన





## అవగాహన కల్పించిన స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆపదమిత్ర శిక్షణ పొందుతున్న వాలంటీర్లకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ ఫైటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూ కలెక్టరేట్ సమీపంలోని నాక్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ఈ ఆపద మిత్ర శిక్షణ శిబిరంలో భాగంగా నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు అగ్నిమాపక సిబ్బంది వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆయిల్ ఫైర్ కు సంబంధించి ఫోమ్ ద్వారా నివారించే అంశంపై ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అదేవిధంగా శిక్షణ పొందుతున్న వాలంటీర్లతో చేయించారు. భారీ భవనాలలో పై అంతస్తుల ప్రమాదం జరిగిన సందర్భంలో దానిని నివారించే విధానాలను అగ్ని మాపక శాఖ సిబ్బంది ద్వారా ప్రయోగాత్మకంగా చూపించారు. ప్రమాదాలు సంభవించి నప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# బస్సాపూర్ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం బస్వాపూర్ ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాగ్ రాజ్ కు వెళ్తున్న ఇన్నోవా కార్‌ను బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడిపడంతో ఢీ కొట్టింది. కారులో ప్రయనిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు. బస్సు డ్రైవర్ రాజ్బన్ పటేల్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# దొంగతనం కేసులో ముగ్గురి అరెస్టు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వ్యక్తిని బెదిరించి అతని నుంచి నగదు దొంగతనం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. రాజస్థాన్ కు చెందిన బచ్చు సింగ్ బాగ్రియా అనేవ్యక్తి కి మాయమాటలు చెప్పి అతని నుంచి నలబై వేల రూపాయలు అపహరించారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి బోధన్ బస్ స్టాండ్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపు లోకి తీసుకుని విచారణ జరిపారు. షేక్ అబ్దుల్లా, షేక్ మహ్మద్, సయ్యద్ సజ్జాద్ లను విచారించి వీరి వద్ద నుంచి పది వేల రూపాయలు రికవరీ చేసినట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు.

# అంగరంగ వైబోవంగా శ్రీవారి చక్రస్నానం





టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల మామిడి పల్లిగ్రామ శివారులో గుత్ప ఎక్స్ రోడు వద్దగల శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ అపురూప వెంకటరశ్వ స్వామి దేవాలయం, 13 వ.బ్రహ్మోత్సవాల సందర్భం గా సోమవారం వేద పండితుల వేదమంత్రాలతో శ్రీ అపురూప వెంకటేశ్వరస్వామీ చక్ర స్నానము, చూడ ముచ్చటగా కనుల పండుగగా, వైబోవంగా ఘనంగా జరిగింది. ఉదయం 9 గంటలకు నిత్యనిది, యాగశాలలో సుదర్శన నారసింహ మహాహోమము, శ్రీవారికి అవబ్రద ము, చక్రాతీర్థము, చక్రాస్నానము కుంభప్రోక్షణ జరిగింది.సాయంత్రము 6 గంటలకు దేవతో ద్వాసనము, శ్రీపుష్పయాగము, ద్వాదసారాదన, సప్తావరణము, ధ్వజా వరోహనము, ఉత్సవ సమాప్తి, యజమానులకు మహా దాశిర్వచనము, ఆచార్య ఋత్విక్ సన్మాన కార్యక్రమాలు ఘనంగా జరిపారు. కార్యక్రమములో ఆలయకమిటి చైర్మెన్ అమృత లతరెడ్డి, కమిటీ సభ్యులు నెల్లుట్ల రమాదేవి, వి . ప్రభాదేవి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, విడిసి సభ్యులు, వార్డు మెంబర్లు, యువతి యువకులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ, శ్రీవారి ప్రసాదంగా , అన్నదానం నిర్వహించారు. విచ్చేసిన భక్తజనప్రజలు ఆలయా ప్రాంగణములో వెలసిన దుకా ణల సముదాయములో. తినుబండారాలు, పిల్లలకు ఆట వస్తువులు కొని ఇంటిముఖం పట్టారు.

# ఖండేరాయ మహాదేవుని ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదశివానగర్ మండలం ఉత్నూర్ గ్రామంలో శ్రీ ఖండేరాయ మహాదేవుని 22వ ఆలయ వార్షికోత్సవంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖండేరాయ మహాదేవుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





కెసిఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ శ్రేణులు కల్లడి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కెసిఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి సాధించిన మహాయోధుడని.కేసరి మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు.సారే రావాలి కేసీఆర్ రావాలి,అని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ కార్యా లయంలో రక్తదాన కార్యక్రమం చేపట్టి,మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆదిలాష్,సొంతే రమేష్ (చినరామ్), చిన్నరెడ్డి, ప్రశాంత్, మని, రాజు, అనీల్, తాజు, లడ్డు, గంగాధర్, సాయిలు, రమేష్, రాజు, పాల్గొన్నారు

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:



కేంద్రమంత్రి బండి సంజయ్ ను బాన్సువాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గురుకుల శ్రీనివాస్ గుప్తా సోమవారం కరీంనగర్ లో జరిగిన గ్రాడివేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో కేంద్రమంత్రిని సన్మానించి పలు అంశాల గురించి చర్చించారు. ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్






తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని మాన సిక వికలాంగుల శాంతి నిలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ జెడ్పిటిసి భానోత్ కొండా, బంధం శీను, రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు, మండల కార్మిక శాఖ అధ్యక్షులు బంధం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
18-02-2025


# బీజెపి, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం తోనే బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు

**ఓటమి తప్పదనే భయంతోనే**
**ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టలేదు**
**తెలంగాణకు బిజెపితో ఒరిగిందేమీ లేదు**
**నిరుద్యోగులను మోసం చేసేవి**
**బిఆర్ఎస్, బిజెపి పార్టీలే**
**విలేకరుల సమావేశంలో**
**మంత్రి జూపల్లి కృష్ణారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీ లోపాయికారి ఒప్పందం తోనే ఈ ఎన్నికల బరిలో పోటీ చేయడం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ, భారతీయ జనతా పార్టీలు ఈ రెండు నిరుద్యోగులను మోసం చేసే పార్టీలేనని విమర్శించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదన్నారు. అయితే బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు బీసీ కుల గణనపై విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. అంతేకాకుండా తెలంగాణకు బిజెపితో ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యం కావడానికి బిజెపి ప్రధాన కారణం అన్నారు. బిజెపి పార్టీ కేవలం మతాన్ని రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతోందని విమర్శించారు. త్యాగాలకు కుటుంబమైన రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ పార్టీకి ఏమాత్రం లేదన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేక వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

పట్టణ ఆర్యవైశ్య సంఘం కిషన్ గంజ్ లో వైశ్య కుల గురువు శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళ దీపుర వామనాశ్రమ మహాస్వామి వారి మంగళ శాసన ములతో మహా కుంభాభిషేక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.శ్రీ సంస్థాన్ హాళదీపుర వైశ్య పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ హాళదీపుర వామనాశ్రమ మహాస్వామీజీ వారి దివ్య మంగళ శాసనములతో అమ్మవారికి విశేష వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి మూల మంత్ర శ్రీ సూక్త సంపుటీకరణ పారాయణ హెూమం,ఆర్యవైశ్యుల కుటుంబాల్లో పిల్లల వివాహాలు ఆలస్యముగా జరగడము దృష్టిలో ఉంచుకొని వివాహము కాని అమ్మాయిలు,అబ్బాయిల సత్సంకల్పముతో ఉదయం సామూహిక గిరిజా కళ్యాణము, సాయంత్రం 5-05 ని||లకు అమ్మవారికి 108 దంపతులచే విశేష సామూహిక లక్ష పుష్పార్చన, పూజ్య స్వామి వారి అనుగ్రహ భాషణము,మంగళహారతి,మహా మంత్ర పుష్పము, మహదాశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పార్శి ఆత్మరాం గుప్తా, పెద్ది రాజేందర్ గుప్తా, పెంద్యాల శ్రీనివాస్ గుప్తా, పాల్తి రవికుమార్ గుప్తా, పార్శి రాఘవేందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా,భక్తులు పాల్గొన్నారు.

# ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అంకిత్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలను,మండలకేంద్రంలోని ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఫార్మసీ విభాగంలో మందులను పరిశీలించారు. మందుల కొరత రాకుండా ఆసుపత్రి వైద్యులు ఎప్పటికప్పుడు పైఅధికారులకు సమాచారమిచ్చి మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం ఓపిని ఆయన పరిశీలించారు. రోగులతో మాట్లడి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు. మెను ప్రకారం బోజనం పెట్టాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు. అనంతరం గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ పాఠశాలలో త్రాగునీటి వసతి ని పరిశీలించినా అనంతరం కిచెన్ రూంలో కూరగాయలను, పప్పుదినుసులను పరిశీలించారు. విద్యార్దులకు నాణ్యమైన బోజనం అందించాలని ఆయన ఆదేశించారు. జనరల్ విజిట్ లో బాగంగా పాఠశాలలను తనిఖీ చేసినట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ షాహిస్తా పిర్దోస్, ఆయుష్ డాక్టర్ వెంకటేష్,గురుకుల ప్రిన్సిపల్ గంగాశంకర్,సూపర్వైజర్లు రాజేశ్వర్,దేవేందర్,ఎంపిఓ మన్మోహన్ శాస్రి, సెక్రటరీ నాగరాజు,ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని అందించాలి

**మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యార్థులకు చదువుతోపాటు ప్రయోగాత్మకమైన అంశాలపై పరిజ్ఞానాన్ని అందించాలని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ శాసనసభ్యుడు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థల అధ్యాపక, ఉపాధ్యాయులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అహర్నిశలు ఆధునిక సమాజానికి కావలసిన విద్యను అభ్యసిస్తూ విద్యార్థులను భవిష్యత్తు దిశగా శిక్షణ అందించాలన్నారు. విద్యార్థులకు అకుంఠిత భావంతో విద్యను అందించాలని, విద్యార్థులు సైతం పూర్తి శ్రద్ధతో విద్యను అభ్యసించాలని సూచించారు. కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సి. హెచ్. రజనీకాంత్ మాట్లాడుతూ మార్చి నెలలో జరిగే 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి నిబద్ధతతో జరగాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆయన కోరారు. ప్రస్తుతం వచ్చే పరీక్ష కాలం కావడంతో విద్యార్థులందరూ పూర్తిగా శిక్షణ పొంది పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఎవ్వరూ కూడా మాస్ కాపీపై ఆధారపడకూడదని ఆయన నిక్కచ్చిగా సూచించారు. సాధారణ విద్యతో పాటు నైపుణ్య విద్యను సైతం నేర్చుకోవాలని, తల్లిదండ్రులు చేదోడు వాదోడుగా ఉండాలని, నైపుణ్య విద్య ఎంతో తోడ్పడుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపల్ ఎం. డి. ఫరీదుద్దీన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్బిన్ హమ్దాన్, వ్యవసాయ బోర్డ్ మెంబర్ గడుగు గంగాధర్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాకతీయ విద్యాసంస్థ ఉపాధ్యాయ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎక్లాస్ పూర్ గ్రామస్తులు సంగీత - ఈర్వంత్ రావు పాటిల్ లకుమారుడు సూరజ్ వివాహానికి హాజరై నూతన వధూవరులు సూరజ్ - సంజన లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ,సురేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలోకోటగిరి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.



# ఇబ్రహీంపూర్ లో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలోని ఇబ్రహీంపూర్ శివారు లోగల నూతన హనుమాన్ ఆలయాన్ని మద్దిపాటి కేశవరావు వారసులు శివారు ప్రాంత రైతులు కలిసి నిర్మించిన హనుమాన్ ఆలయం పూర్తి అయిన సందర్భంగా సోమవారం భక్త హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపణ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇందులో బాగంగా అంతకు ముందు ఆలయంలో ఆవాహిత దేవతాపూజ,క్షేతఫల, బలిపూజ,తోపాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్టాపన అనంతరం పూర్ణాహుతి, ఈ సందర్భంగా హెూమయజ్ఞలు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హుందన్,మండల అధ్యక్షులు పులిశ్రీనివాస్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం,సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి శంకర్ నాయుడు, బంజకామప్ప నాయుడు పోతన్న, బొబ్బిలి శ్రీనివాస్, ఆకులశ్రీనివాస్,రాంరావ్ దేశ్ముఖ్, అబ్బన్న, మచ్కూర్ గంగాధర్, రైతులు, గ్రామస్తులు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ళకు ఒకరోజు జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని పేకాట ఆడుతున్న పది మందికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ బోధన్ కోర్టు న్యాయ మూర్తి సోమవారం తీర్పు చెప్పారు. పేకాట ఆడుతున్న పది మంది వ్యక్తులను అరెస్టు చేసి బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. వీరికి పది వేల రూపాయల జరిమానా,ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ న్యాయ మూర్తి తీర్పు వెల్లడించారని రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి రెడ్డి తెలిపారు. ఎవరైనా పేకాట ఆడుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశంలో బిజెపి ఇన్చార్జిల సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండలంలో మండల అధ్యక్షురాలు మమత రాజేశ్వర్ అధ్యక్షతన,ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలలో భాగంగా మండల ఇన్చార్జిల సమావేశం ఘనంగా జరిగింది. ఇట్టి సమావేశంలో మండలంలోని ఇన్చార్జి లకు, టీచర్స్ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ దిశా దశను నిర్దేశిస్తూ కూలంకషంగా చర్చ జరిగింది. తమ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులకు పట్టభద్రులకు విన్నవించారు గతంలో ఎన్నికైన ఎమ్మెల్సీ అభ్యర్థులు, పట్టభద్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదు. కావున బిజెపి నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న మల్కా కొమరయ్య కి పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్నటువంటి అంజి రెడ్డి కి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని బిజెపి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ జిల్లా కన్వీనర్ డాక్టర్ కొండ ఆశన్న , ముఖ్య అతిథిగా డాక్టర్ విశ్వ ప్రకాష్ బాబు. కల్లిగొట్ గంగన్న, గంగోని సంతోష్, ముప్పిడి గంరెడ్డి ,రామావత్ సురేష్ నాయక్,గంగోని వినోద్,చింత ప్రవీణ్ రెడ్డి, దేదావత్ రమేష్ నాయక్, రాథోడ్ రాజశేఖర్,రాజేందర్ రెడ్డి, బోబిల్లి రమేష్, నర్సింగ్ రావ్,ధర్మపతి, ప్రణీత్,అనిల్,హన్మ గౌడ్, శివకుమార్, మహేష్, కళ్యాణ్,పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ రథసారధి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం మండల అధ్యక్షులు వాసరి రమేష్ మాట్లాడుతూ మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మన రాష్ట్రంలో అన్ని సబండ వర్గాలకు అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అరికెల శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, విజయ్ ,శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైండ్ల భూపతి**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైండ్ల భూపతి కోరారు. సోమవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని హైదరాబాదులో తనసగృహంలోకలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతోమంది దివ్యాంగులు పేద కుటుంబంలో ఉన్నారని చెప్పారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ప్రతి దివ్యాంగునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే అన్ని విధాలుగా దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ తో పాటు మండల తహాశీల్దార్ కార్యాలయంలో జరిగే లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఐటి అధికారి సూర్యభగవాన్ లతో కలిసి సబ్ రిజిస్ట్రార్, మండలాల తహాశీల్దార్లతో ఆదాయపు పన్ను చెల్లింపు, రికార్డుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ తో పాటు మండల తహాశీల్దార్ కార్యాలయంలో జరిగే లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో 10 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగే సమయంలో పాన్ కార్డు సమర్పించని వారు ఫారం-60 జత చేయాలని, సంబంధిత రిజిస్ట్రార్, తహాశీల్దార్ ఫారం-61 ద్వారా వివరాలు నమోదు చేయాలని, పాన్ కార్డ్ కలిగి ఉండి 30 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగిప్పుడు సంబంధిత రిజిస్ట్రార్, తహాశీల్దార్ ఫారం-61 (ఏ) ద్వారా వివరాలు నమోదు చేయాలని వివరించారు. కార్యాలయాలకు సంబంధిం చి ఐటి ఖాతా తెరిచేందుకు సంబంధిత కార్యాలయం టాన్ నంబర్, చిరునామా, ఈ-మెయిల్, కార్యాలయం తరుపున అధికారిక వ్యక్తుల పాన్ కార్డు నకలు ప్రతి జతపరచవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ ప్రియాంక, వివిధ మండలాల తహాశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యోగా పోటీలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం డ్రీమ్ యోగ, ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23న నిర్వహించు యోగా పోటీలను విజయవంతం చేయాలని యోగా శిక్షకుడు, డ్రీమ్ యోగా, ఫిట్నెస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముల్కల్ల శంకర్ కోరారు. సోమవారం పట్టణంలో యోగా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డ్రీమ్ యోగా, ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో సింగరేణి, దాతలు, మిత్రుల సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 400 మంది పాల్గొంటున్నారని తెలిపారు. పోటీలో పాల్గొనే వారితో పాటు, 50 మంది న్యాయ నిర్ణేతలకు, వందమంది ఆర్గనైజర్లకు అన్ని రకాల వసతులు, భోజనాలు, సౌకర్యాలతో పట్టణానికి వన్నె తెచ్చే విధంగా, గతంలో ఎన్నడు లేనట్లుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క యోగా సభ్యులు సద్వినియోగం చేసుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ యోగ కమిటీ సభ్యులు దామోదర్, గంప అనిల్, మద్ది శంకర్, లయోల కుమార్, పూసాల ఓదెలు, కే మచ్చయ్య, చిట్టెంపెల్లి లక్ష్మయ్య, శ్రీనివాస్, సాంబయ్య లు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో, సోమవారం తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బారసాశ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. బీర్కూరు మండలం టిటిడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. బాన్సువాడ నియోజకవర్గం కేంద్రంలోని బారాస కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు. బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బారాసా నియోజకవర్గ నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్, తోపాటు బారాస నాయకులు రమేష్ యాదవ్, శివకుమార్ సూరి, సాయిలు, ఆటో మౌలా, గౌస్, ఎర్రవటి సాయిబాబా, బురి గారి మహేష్ బారాస నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బారాస కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

**బిజెపి నాయకులు ఎన్ఆర్ కోనేరు శశాంక్..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలం రాయికూర్ గ్రామం షేక్ ఇస్మాయిల్ కూతురు సనాబేగం వివాహం కొరకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం 5,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు బేగరివినోద్ కుమార్, ఈశ్వర్ , సాయికుమార్,పందిరి శివ, శంకర్, బీజేపీ సీనియర్ నాయకులు, పాల్గొనడం జరిగింది.

## వనదుర్గ, పెద్దిరాజుల 6వ వార్షికోత్సవ కళ్యాణం



టైమ్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని వనదుర్గ (పెద్దమ్మ) పెద్దిరాజుల 6వ వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మ, పెద్దిరాజుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు.

# పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పిల్లల్లో చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించేలా చూడాలని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో పిల్లలో విద్యను పెంపొందించడంతో పాటు వారిలో నైతిక విలువలు పెంపొందించేలా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య యాజమాన్యం కేవలం విద్యనే కాకుండా పిల్లల్లో నైతిక విలువలను సైతం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి, అనంతరం తల్లిదండ్రులపై వారి కున్న ప్రేమను చాటారు.

అదేవిధంగా ఇటీవల నిర్వహించిన క్యాట్ పరీక్షలో నగరు బహుమతి సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. అదే విధంగా సిఓఐపిఎల్ లో ఇద్దరు విద్యార్థులు, ఐపీఎల్ లో 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందిం చారు. ఉకార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, సీ బ్యాచ్ ఇంచార్జ్ సంపత్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు నూకల సునీత, తిరుమల, కార్యక్రమ ఇంచార్జ్ మమత, శ్యామల, అదితి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయకంగా ఉపకరణాల పంపిణీకి చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని దివ్యాంగులకు ఉపయోగపడే విధంగా జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, అలింకో సంస్థ ప్రస్తేటిస్ట్ ఆర్థోటిస్ట్ వైద్యులు డాక్టర్ సునీత సుభాదర్శిని దాస్ లతో కలిసి 4 రకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు అర్హుల ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, దివ్యాంగత్వ శాతం, అర్హతను బట్టి దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు ఈ కార్యక్రమానికి హాజరై, వారి వివరాలు నమోదు చేసుకున్నారని, ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన తరువాత అలింకో సంస్థచే వారికి కావలసిన ఉపకరణములు త్వరలోనే అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, మజ్జిగతో పాటు త్రాగునీరు, హెల్ప్ స్క్వాడ్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 18న చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్, మందమర్రి అర్బన్ ప్రాంతాల వారికి, ఫిబ్రవరి 19న తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి, ఫిబ్రవరి 20న లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మంచిర్యాల ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్లు, అలింకో సంస్థ ప్రతినిధులు, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఎండి ఫర్జానా బేగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, సఖి సిబ్బంది, డిహెచ్ఈడబ్ల్యు, చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

వార్షికోత్సవం ,విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.వర్ని మండల పరిధిలోని సేవాలాల్ తండాలోనీ శ్రీ జగదాంబ మాత - సేవాలాల్ మహారాజ్ మందిర 10 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరంబీర్కూరు మండలం బరంగ్ ఏడిగి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరమేశ్వర ఆలయంలో విగ్రహ పున: ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభ కాలిషాస్థాపనమహోత్సవం , శివనామ సప్తహా 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సమితి అధ్యక్షులు శ్రీ బధ్యనాయక్ , ఆలయ కమిటీ చైర్మన్ పిర్యానాయక్ , బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దంపతులను సన్మానించిన కాంగ్రెస్ కార్యకర్త దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని రామేశ్వరంపల్లి స్వగ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దంపతు లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మండల కేంద్రానికిచెందిన కానగళ్ళ రాణి, నరహరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దంపతులు సోమవారం శాలువాతో సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్త దంపతులను 25వపెళ్లిరోజు సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి దంపతులు శాలువాతో సన్మానించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
18-02-2025


# కల్యాణం.. కమనీయం

● ఖండేరాయ-మాండాలమ్మ కళ్యాణ మహోత్సవం
● పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలోని ఉత్తునూరు గ్రామంలో శ్రీ ఖడేరాయ మహాదేవుని 22వ వార్షి కోత్సవ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదా లు స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ ఖడేరాయ- మాండాలమ్మ వారి కళ్యాణ మహోత్సవం అట్టహాసంగా జరిపించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి భక్తి పారవ శ్యంలో మునిగితేలారు. వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి



వారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ఆవరణలో భక్తులతో సందడి నెలకొంది. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. విడిసి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో పెద్ద సంఖ్యలో దుకాణాలు వెలిశాయి. రాత్రి ఒగ్గు కథ కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక రైళ్లలో జనరల్ భోగీల సంఖ్య పెంచాలి



జిల్లా దళిత మేధావుల ఫోరం బాధ్యుల యంగల అమరయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫ్లారంపై జరిగిన తోక్కిసలాటలో 18 మంది మృతి చెందడం బాధాకరమైన విషయం. ఇది ముమ్మాటికీ మానవ తప్పిదం వలన జరిగిన దుర్గటన అని కేంద్ర ప్రభుత్వ రైల్వే మంత్రి చేతకాని తనానికి అసమర్ధతకు నిదర్శనం అని ఈ సంఘటనకు నైతిక భాద్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి రాజీనామా చెయ్యాలని దళిత మేధావుల ఫోరం జిల్లా బాద్యులు యంగల అమరయ్య అన్నారు. సోమవారం మీడియాతొ మాట్లాడుతూ మహా కుంభ మేళాకు హాజరయ్యే ప్రజలకు తగ్గట్టుగా ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో కేంద్రం విఫలమైందన్నారు. రైళ్లలో పేద మధ్యతరగతి ప్రజల ప్రయాణాల పట్ల కనీస జాలీ దయ చూపకపోవడం విడ్డురమన్నారు. జనరల్ క్లాస్ బోఘీలను కుదించి, రిజర్వేషన్ భ్గోలెను పెంచి మధ్యతరగతి ప్రజలకు ప్రయాణంలో చుక్కలు చూపిస్తున్నారని, ఆదాయాన్ని పెంచుకోవడంలో చూపించే ప్రాధాన్యత పేద ప్రజల ప్రాణాల పట్ల చూపకపోవడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా రైల్వే వ్యవస్థ పేద మధ్యతరగతి ప్రజల ప్రాణాలను గాలి కొదిలేస్తున్నాయని, జనరల్ భోగీలనను తగ్గించడం వల్ల ప్రయాణాల్లో నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ప్రజలు పశువులు గొర్రెలు మాదిరిగా బోగిలలో కుక్కుకొని ప్రయాణాలు చేయవలసి వస్తుందన్నారు. ఇదేనా వికసిత్ భారత్ లక్ష్యం అని అయన ప్రశ్నించారు,ప్రయాణాల్లో ప్రజల అవసరాలు తీర్చడంలో రైల్వే వ్యవస్థ పేద ప్రజల పట్ల చవతి తల్లి ప్రేమను చూపిస్తుందని ఇటీవల న్యూఢిల్లీ రైల్వే ప్లాట్ఫారం పై జరిగిన దుర్ఘటన దీనికి నిదర్శనమన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అన్నీ లైన్ లలో ప్రయాణీకుల రద్దీకు తగ్గట్టుగా జనరల్ భ్గోలెను పెంచి పేద మధ్య తరగతి ప్రజల ప్రయాణ సమస్యలు తీర్చాలన్నారు.

# విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

టైమ్స్ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలం రామేశం పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు అనంత గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సొసైటీ అధ్యక్షుడు భూమిరెడ్డి, మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

# బోర్లం గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

అటెండర్ శాంతను ఉద్యోగం నుంచి తొలగించాలి

సబ్ కలెక్టర్కు లిఖితపూర్వకంగా తెలియజేసిన విద్యార్థినుల తల్లిదండ్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నెల రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా నవీపేట్ ఉన్నత పాఠశాలలో చదివే ముగ్గురు విద్యార్థినిలు పాఠశాలకువెళ్లకుండాఅదృశ్యమయ్యారు. ఈ విషయం సంచలం సృష్టించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. చివరికి వారి దగ్గర ఉన్న ఫోన్ల ఆధారంగా వారి ఆచూకీ కనుగొనడంతో ఇటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఈనెల 14న ఒక వ్యక్తి తన చెల్లెలు అని చెప్పి ద్విచక్ర వాహనంపై తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో పెట్రోల్ లేకపోవడంతో వాహనం నిలిచిపోయింది. చుట్టుపక్కల వారికి ఆ యువకుడు డబ్బులు అడగడంతో అనుమానం వచ్చి చితకబాది పోలీసులకు అప్పగించారు.

# ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణా రావు హాజరై జిహెచ్ఎంసి మహిళా సిబ్బంది 100 మందికి చీరలు పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు , తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకుడు తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం శుభ సందర్భంగా కేక్ కట్ చేసారు. అనంతరం పురోహిత బృందంతో ఆశీర్వాదాలు, పాస్టర్ బృందం, ఇమామ్ బృందం వారు కేసీఆర్ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు, సుమారు 50 మంది వరకు రక్త దానం చేశారు, తర్వాత హరితహారం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి సుమారు 100 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజా దేవి మరియు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ నాయకులు స్వరూప రాణి త్రివేణి సాయి గౌడ్, అమర్,సురభి రమేష్, అరవింద్,పాండుగౌడ్,రమేష్, సిల్వర్ మనీష్,జగదీష్, సమద్, ప్రీతి రాజు, నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి

# అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



(యూనియన్లకు అతీతంగా) ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ చిత్తారమ్మ ఆలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ (యూనియన్లకు అతీతంగా) అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీని వాసరావును కలిశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పివి నాగరాజు కుమార్, కిషోర్ చారి, సలహాదారులు మధుసూదనాచారి, కళ్యాణ్ చక్రవర్తి, అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్, కోశాధికారిగా బెల్లం శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్, ధనుంజయ్ చారి, ఆనంద రావు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందు, లక్ష్మి, నాగమణి, కార్యవర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, పబ్లిసిటీ సెల్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, నియమితుల య్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, మహేందర్, చంద్రశేఖర్, అంజి బాబు, వీరారెడ్డి, ,వినీల్ గౌడ్, శ్రీధర్, రంజిత్, ప్రభాకర్ రెడ్డి, కూరాకుల నరసింహారావు, హేమంత్, సునీల్ వినీల్ గౌడ్, వీరేంద్ర, రవీందర్ రెడ్డి, సురేష్,తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేకు మరో మారు అవకాశం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎవరైనా పట్టణ ప్రజలు సమగ్ర కుల గణన సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకొనన్నట్లయితే వారికి ప్రభుత్వం మరోమారు అవకాశం కల్పించడం జరిగిందని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6, 2024 నుండి నవంబర్ 31, 2024 వరకు ప్రతి ఇంటి నుండి ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ విషయాలను, ఎన్యూమరేటర్లచే 8 పేజీలతో సమాచారాన్ని సేకరించారన్నారు. ఎవరైనా అనివార్య కారణాలతో అప్పుడు వారి కుటుంబ వివరాలు నమోదు చేసుకోని వారు ఉన్నట్లయితే వారికోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఫిబ్రవరి 16, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు మున్సిపల్ కార్యాలయ పని వేళలో పట్టణ మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రంలో సంబంధిత ఫారం నందు కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ విషయాలను నమోదు చేసుకోగలరని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బీర్కూర్ సహకార సంఘం అధ్యక్షుడు కొల్లిగాంధీ రాజీనామా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ సహకార సంఘం అధ్యక్షులు గాంధీ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని సీఈఓ కు అందజేయగా ఆయన రాజీనామాలు ఆమోదించారు. ఈ విషయంపై గాంధీ ని వివరణ కోరగా తన ఆరోగ్య రీత్యా రైతులకు సరైన సేవలు అందించలేకపోతున్నానని దీనిని దృష్టిలో పెట్టుకొని తాను తన పదవికి రాజీనామా చేయడం జరిగిందని వెల్లడించారు. మూడుసార్లు సహకార సంఘం అధ్యక్షులుగా పనిచేసి సుమారుగా 15 కోట్ల రూపాయల ఆస్తులను కూడా పెట్టారు. సహకార సంఘాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఆదర్శ సహకార సంఘం గా పేరు తీసుకువచ్చారు గాంధీ. రైతులకు అండగా నిలిచిన గాంధీ తన పదవికి రాజీనామా చేశారు.

రాజకీయ కారణాలే.. : మూడుసార్లు సహకార సంఘానికి అధ్యక్షులుగా పనిచేసి ఎన్నో అభివృద్ధి పనులు చేసిన సహకార సంఘం అధ్యక్షులు కే గాంధీ రాజీనామా వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని తెలుస్తుంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కే గాంధీ ఇద్దరూ ఒకే చోట చదువుకున్న విద్యార్థులు. కానీ రాజకీయంగా ఎదిగిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, కొన్ని రోజులుగా బీర్కూర్ సహకార సంఘం అధ్యక్షుడు గాంధీపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. కొన్ని రోజులుగా గాంధీ రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. కొన్ని శక్తులు ఆయన రాజీనామా చేయడానికి కుట్రలు పన్నినట్లు తెలుస్తుంది. ఆరోగ్య రీత్యా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అని చెప్పుకుంటున్న గాంధీ రాజకీయ కారణాల వల్లే ఆయన సహకార సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం.

# బైక్ చోరి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ మండల గ్రామానికి చెందిన బండి సిద్ధగిరి కి చెందిన గ్లామర్ బైక్ చోరీకి గురైంది. శుక్రవారం తన ఇంటి ముందు బైకును పార్కు చేశారు. తిరిగి చూసే సరికి బైక్ లేదు. తెలియని దుండగులు బైక్ ఎత్తుకెళ్లారు. వాహనదారుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ప్రభుత్వాలు మారిన మారని కాంట్రాక్ట్ కార్మికుల బతుకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్టు కార్మికుల బతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉన్నాయని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం ఏరియాలోని సివిల్ విభాగం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కాంటాక్ట్ కార్మికులు పలువురు సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు సిఐటియు పోరాటాలకు ఆకర్షితులై, యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ సిఐటియు నాయకులు యూనియన్ కండువాలు కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కనీస వేతనాలు, పని భద్రత, హక్కులను కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, ఉన్న హక్కులను సైతం హరించే పద్ధతిలో చట్టాలను మార్చి, నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో కార్మికులను పూర్తిగా కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేసే విధంగా ముందుకు వస్తున్నారని విమర్శించారు. దీని ఫలితంగా కార్మికుల కొనుగోలు శక్తి లేక దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్న పాలకులు అవేవీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా సింగరేణి మనుగడకు, ఉత్పత్తిలో కీలకపాత్ర వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల బతుకులలో మాత్రం సింగరేణి యాజమాన్యం వెలుగులు నింప లేక పోతుందని విమర్శించారు. చేసిన ఒప్పందం అంశాలను అమలు చేయడంలో గాని, వేతనాలు పెంచడంలో గాని సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలమవుతుంది ఆరోపించారు. కార్మికులు ఈ పరిస్థితులను గమనించి, కార్మికులంత ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ప్రజాతంత్ర నాయకులు సంకె రవి, ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సాంబార్ వెంకటస్వామి, నాయకులు కుమార్, శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కాజీపేట రాజేశం, మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు రమేష్, నాయకులు తిరుపతి, చంటి, సివిల్ కార్మికులు వెంకటేష్, హిమామ్, ఈ శ్రీనివాస్, ఆర్ శ్రీనివాస్, సందీప్, శివకుమార్ లు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కేటాయించిన గది తెరుచుకునేది ఎప్పుడు!

సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఆశా వర్కర్లు కేటాయించిన గది ఎప్పుడు తెరుచుకుంటుందని సంబంధిత అధికారులను సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి సోమవారం ప్రకటనలో ప్రశ్నించారు. ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి డెలివరీ కేసులు తీసుకొని వచ్చే ఆశా వర్కర్లకు కనీసం కూర్చునేందుకు, రెస్ట్ తీసుకునేందుకు, భోజనం చేసేందుకు గది తో పాటు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడం శోచనీయమన్నారు. ఎంతో శ్రమకోర్చి పనిచేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం, అధికారులు ఈ విధంగా వ్యవహరించడం సరి కాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని, ఆశా వర్కర్లకు అన్ని వసతులతో కూడిన గదిని కేటాయించి, ఆశా వర్కర్లకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## కూకట్ పల్లిలో యూరో కిడ్స్ యాన్యువల్ డే సెలబ్రేషన్స్




టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యకు తమ స్కూలు ప్రాధాన్యత నిస్తుందని యూరో కిడ్స్ స్కూల్ యజమాని రమ్యశ్రీ పేర్కొన్నారు. తమ సంస్థకు చెందిన చింతల్, గాజుల రామార బ్రాంచీలకు సంబంధించి యాన్యువల్ డే ఉత్సవాలను కూకట్ పల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి లక్ష్యాలకు అనుగుణంగా విద్యను నేర్పడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై తమ చిన్నారులను ప్రోత్సహించారు.

# ఆర్మీ జవాన్ బూదాల మనోజ్‌పై కేసు నమోదు

- గైర్హాజరు -ఆర్మీ డిజెర్టర్గా మారిన మనోజ్!
- లైంగిక వేధింపులు, క్రిమినల్ కేసుల నేపథ్యం!
- చింతకాని స్టేషన్లో దాడి.. అట్రాసిటీ కేసు నమోదు!
- సామాజిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు పోలీసుల హెచ్చరిక!
- చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు : వైరా ఏసీపీ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఆర్మీ విధులు ప్రతి భారతీయుడికి గర్వకారణం. కానీ, కొన్ని సందర్భాల్లో కొందరు వ్యక్తులు విధుల నుంచి తప్పించు కోవటమే కాకుండా, వివిధ నేరాల్లో మునిగి పోవడం ఆందోళన కలిగించే విషయం. ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న బూదాల మనోజ్ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విధులకు హాజరుకాకుండా పారిపోయిన ఈ ఆర్మీ జవాన్పై రక్షణ శాఖ డిజెర్టర్ ఉత్తర్వులు జారీ చేసింది. పైగా, అతని పై పలుమార్లు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇలాంటి వ్యక్తిపై దాడి జరిగిన ఘటన మరో చర్చనీయాంశం. చివరకు, పోలీసుల పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన 'వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది.

### ఆర్మీ విధులకు గైర్ హాజరు

వైరా ఏసీపీ కార్యాలయం ప్రకారం, బూదాల మనోజ్ అనే వ్యక్తి ఆర్మీ విధులకు హాజరు కాకుండా పారిపోయాడు. అతనిపై ఆర్మీ అధికారులు డిజెర్టర్గా గుర్తించి, అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేశారు. ఫిబ్రవరి 14న, వైరా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్లోని ఆర్మీ హెడ్క్వార్టర్స్కు అప్పగించారు. ఇదే ఘటన గతంలోనూ జరిగింది. అప్పటికీ అతను విధులకు హాజరుకాకుండా మళ్లీ తప్పించుకున్నాడని పోలీసులు వెల్లడించారు.

### లైంగిక వేధింపుల ఆరోపణలు!

ఆర్మీ విధుల నుంచి తప్పించుకోవడం ఒక్కటే కాదు, బూదాల మనోజ్పై పలువురు ఫిర్యాదులు కూడా నమోదయ్యాయి. ఒక యువతిని లైంగికంగా వేధించిన కేసు, భార్యను హింసించిన కేసులతో పాటు మరికొన్ని క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. అతని ఆచరణ శైలిని పరిశీలిస్తే, ఇది కేవలం విధుల నుంచి తప్పించుకోవటమే కాదు, చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటున్న ఒక వ్యక్తి చర్యలుగా పోలీసులు పేర్కొన్నారు.

### అట్రాసిటీ కేసు నమోదు!

ఇది ఇలా ఉండగా, చింతకాని పోలీస్ స్టేషన్లో జరిగిన మరో ఘటన మరో వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చింది. నాగులవంచ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన దాడి కేసులో నిందితుడిగా విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్కు వచ్చిన బూదాల మనోజ్పై అక్కడే కొందరు వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనపై మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

### పోలీసులపై అసత్య ఆరోపణలు

చట్టాన్ని తప్పించుకునే ప్రతి ఒక్కరూ పోలీసులపై అసత్య ఆరోపణలు చేయడం కొత్త విషయం కాదు. ఇదే విధంగా బూదాల మనోజ్ కూడా పోలీసుల పై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిజమైన విషయాలను దాచిపెడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, పోలీసులు పూర్తిగా నిష్పక్షపాతంగా విచారణ కొనసాగిస్తున్నప్పటికీ, అతను కావాలనే అర్థరహిత ఆరోపణలు చేస్తూ పోలీసుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నట్లు వైరా ఏసీపీ పేర్కొన్నారు.

### చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు

విద్యుత్తు వంటి ప్రభుత్వ సేవల నుంచి ఆర్మీ విధులు వరకూ, సమాజానికి సేవ చేయాల్సిన వ్యక్తి ఇలా నేరపథంలోకి వెళ్లడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. దీనిపై పోలీసులు స్పందిస్తూ, "చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించం. ఎవరైనా సమాజాన్ని మభ్యపెట్టేలా వ్యవహరిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు..

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు పర్వేజ్ పుట్టినరోజు వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్వేజ్ పుట్టినరోజును కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు, ఈ సందర్భంగా బండి రమేష్ శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి ,శ్రీకాంత్ పటేల్ , ప్రకాష్ , సుధాకర్ ,అరుణ్, రాము,అజాజ్ ,అస్లాం ,జమీర్, నరసింహ ,రమణ , హరిప్రసాద్, నయీమ్, బాలరాజు, కిట్టు ,అనిల్, ఇతర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ మదార్ కార్యదర్శి నాదెండ్ల జయరాజు సామినేని జమలయ్య షేక్ బాబు,పోటు బిక్షం,దారెల్లి ప్రభుదానం,షేక్ మీరా సాహెబ్, తెల్లబోయిన గోపి, నాగరాజు,కంచంనరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కాలనీలో జన్మదిన వేడుకలు.,



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు .కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య , సిలివేరి సైదులు, వంకాయలపాటి సత్యనారాయణ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోప్పూరి నవీన్, కొల్లి బాబు, ముప్పిడి వెంకటేశ్వర్లు ,అంబటి సత్యనారాయణ, పడిశాల లక్ష్మీనారాయణ, అనగాని వీరబాబు ,ఆవల శీను, కంచర్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



నేరడ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నందు నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్ కార్యక్రమం జరిగినది చింతకాని మండలంలో నేరడ గ్రామంలో టీం విచ్వల్ గా డాక్టర్ కుమార్ భార్గవ్ సారు మరియు పుష్పలత మేడం గారు 7 విభాగాలుగా తనిఖీ చేసి నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్ ప్రకారం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి దుర్గా బిందు , రామారావు , ఉపేందర్ రెడ్డ,మండల వైద్యాధికారులు డాక్టర్ అల్తాఫ్ సాయికుమార్ టీం, పల్లె దవఖాన డాక్టర్లు ,ఎల్టీలు, వైద్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



మండల పరిధిలోని నాగులంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ జన్మదిన సందర్భంగ రోగులకు పండ్లు పంపిణీ చేశారు .కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, కోప్పూరి నవీన్ ,సిలివేరు సైదులు ,కొల్లి బాబు, అంబటి సత్యనారాయణ, కోప్పూరి నవీన్ ,ఏఎన్ఎం నర్సమ్మ ఆశాలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు కోళ్ల ఫామ్లో బర్డ్ ఫ్లూ కలకలం

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో బర్డ్ ఫ్లూ వైరస్లో కోళ్ల ఫామ్లలోని వందలాది కోళు మృత్యువాత పడుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న ఫామ్లలోని పెంచుతున్న కోళ్లు బర్డ్ ఫ్లూ వైరస్ సోకి రోజూ సుమారు 700 కోళ్లు మృతి చెందుతున్నాయని ఫామ్ నిర్వాహకులు ఉమ్మనేని లక్ష్మయ్య, అప్పన రమేశ్, సురేశ్ తెలిపారు.

## పంచ కట్టు వేడుకల్లో పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవునూరి సత్యనారాయణ లక్ష్మీల మనమరాలు హాసిని, మనుమడు ఆశ్విత్, ఓణీల,పంచ కట్టు వేడుకలో పాల్గొన్న గ్రామ శాఖ అధ్యక్షులు వట్టికొండ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే జానీ, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, సిపిఎం పార్టీ తెలంగాణ రైతు సంఘం నాయకులు జోనబోయిన గురవ య్య, ఎర్రగాని నాగరాజు, బంధం రామారావు, మోదుగుల సైదులు, పాల్గొని చిన్నారులను ఆశీర్వదించినారు.

## ఎమ్మెల్యేకు వినతి

### బిజెపి రాష్ట్ర నాయకులు డి యస్ వెంకన్న నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఆనకట్ట పునర్నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు డి యస్ వెంకన్న నాయక్ అన్నారు. నూతన ఆనకట్టను నిర్మించాలని సోమవారం మరిపెడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబుబాబాద్ జిల్లా,చిన్న గూడూర్ మండలంలోని ఆకేరు వాగు (నది) పైన 1964 వ సం లో నిర్మించిన ఆనకట్ట 2024 సం లో వచ్చిన వర్షానికి కోట్టుకొపోగా దాని స్తానంలో రైతుల సంక్షేమము కోసం ఆకేరు వాగు (నది) పైన నూతన ఆనకట్ట నిర్మాణం కోసం ముఖ్యమంత్రికి తేది 15/10/2024 న ధరఖాస్థు చేసినాను అని అన్నారు. ఇదే విషయంపై డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రంచంద్రు నాయక్ ని మరిపెడ క్యాంప్ కార్యలయంలో కలిసి నూతన ఆనకట్ట నిర్మణానికి ముఖ్యమంత్రి తో మాట్లాడి నిదులు మంజూరి చేయించగలరని కోరగా సానుకూలంగా స్పందించినారని తెలిపారు.ఈ కార్యక్రమములో సిపిఎంఎల్ న్యూ డేమోక్రసి నాయకులు ఎడ్ల మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు.

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు నాగులవంచ గ్రామంలో ఖమ్మం రైతు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య ఇంట్లో టిఆర్ఎస్ పార్టీ నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు శిలివేరు సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## లచ్చగూడెంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు.



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

తెలంగాణ సాధకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు లచ్చగూడెం గ్రామం లో మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు ఇంట్లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత..

### పేదల పాలిట పెన్నిధి ముఖ్య మంత్రి సహాయ నిధి ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజక వర్గం లో నివాసం ఉండే చొక్కారపు.లక్ష్మి వైఫ్ /ఆఫ్ చొక్కారపు వెంకటే శ్వరరావు, లక్ష్మి కి 2023లో జరిగిన ప్రమాదం వల్ల చందా నగర్ లోని మెడికోవర్ హాస్పటల్ లో చికిత్స పొందడం జరిగింది. వైద్యులు చేస్త్ర చికిత్స చేసి లక్ష్మీ కుడి కాలు తొలగించడం జరిగింది. చికిత్స అనంతరం వారు కూకట్ పల్లి లోని కార్యాలయం లో సంప్రదించగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయించగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.60,000లు మంజూరు అయినవి.. చెక్కును బండి రమేష్ శ్రీకాంత్ ముదిరాజ్ అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (18-02-2025)MADKA_times of varha main (13-2).qxd 2/18/2025 6:26 AM Page 9

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
18-02-2025


# కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

### బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్.. ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### 71 కిలోల కేక్ కటింగ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే, ప్రజలు సంతోషంగా ఉండాలంటే రాష్ట్రంలో మరల కేసీఆర్ పరిపాలన రావాలని సంవత్సరమున్నర కాంగ్రెస్ పరిపాలనలో విసిగిపోయిన ప్రజలకు అర్థం అయిందని బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను జిల్లాలోని చెన్నూరు పట్టణంలో డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చెన్నూరు పట్టణంలోని శివాలయంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం రక్తదానం శిబిరం నిర్వహించి, స్వయంగా రాజా రమేష్ రక్త దానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ రాజా రమేష్ తో పాటు సుమారు 30 మంది పార్టీ శ్రేణులు రక్తదానం చేశారు. అనంతరం ఐబి చౌరస్తాలోని దర్గాలో మైనార్టీ లతో ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. ఈసందర్భంగా చెన్నూరు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 71 కిల్లోల కేక్ కట్ చేసి, తమ అభిమాని చాటి, అనంతరం కొత్త బస్టాండ్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ అగ్ర నేత కేటిఆర్ పిలుపుమేరకు బాల్క సుమన్ ఆదేశానుసారం కెసిఆర్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. చెన్నూరు నియోజకవర్గంలోని నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు కేసీఆర్ వెన్నంటే ఉండి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పార్టీ ఆదేశాల మేరకు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నిర్వహిస్తూ, విజయవంతం చేస్తామని తెలిపారు. కేసీఆర్ ను మరల ముఖ్యమంత్రి చేసి, బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చేంత వరకు బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త సైనికుడిగా అలసిపోకుండా, కష్టపడతామన్నారు. ఆరు దశాబ్దాలు సాధ్యం కానటువంటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్నామని కేసీఆర్ గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ నాయకులు నవాజోద్దీన్, మంత్రి బాపు, సాధబోయిన కృష్ణ, దామోదర్ రెడ్డి, సమ్మిరెడ్డి, నాయిని సతీష్, సాంబ గౌడ్, రివెల్లి మహేష్, సురేష్ రెడ్డి, మోతె తిరుపతి, మేడి తిరుపతి, విద్యాసాగర్, తుమ్మ రమేష్, అయోగ్, ఆరిఫ్, వేముల మహేందర్, వెంకట్ రాజం, నిమ్మల సంతోష్, సుధాకర్, భారతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ, యువజన, మైనార్టీ, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసిఆర్) 71వ జన్మదిన వేడుకలను పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పాలచెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలోని మనోవికాస్ పాఠశాలలో పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఆశలను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దక్కుతుందని కొనియాడారు. రాష్ట్రంలో మరల కెసిఆర్ పాలనకై ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని తెలిపారు. అనంతరం పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ను డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం డాక్టర్ రాజా రమేష్, టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, పట్టణ పార్టీ, మహిళ, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా పట్టణ ఇంచార్జ్ గా కొలుగూరి విజయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మాదిగ హక్కుల దండోరా(ఎంహెచ్డి) పట్టణ ఇంచార్జ్, కన్వీనర్ గా కొలుగూరి విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎంహెచ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు, సోమవారం విజయ్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంహెచ్డి జాతీయ అధ్యక్షుడు దండు సురేందర్, రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ ల ఆదేశాల మేరకు విజయ్ కుమార్‌ను పట్టణ ఇంచార్జ్, కన్వీనర్ గా నియమించడం జరిగిందని కో కన్వీనర్లుగా సుద్దాల జనార్ధన్, బత్తుల సరిత లను సైతం నియమించా మన్నారు. ఎంహెచ్డి పునర్నిర్మాణంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులు, బస్తీ కమిటీలు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి, జాతి ఐక్యత కోసం, హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర కమిటీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేయ కుండా, ఎంహెచ్డి బలోపేతానికి కృషి చేయాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల దుర్గయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## సీఐపై పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బాధితురాలు...

టైమ్స్ ఆప్ వార్త - ఎడపల్లి

ఏతప్పు లేకుండా అకారణంగా నన్ను బూతు మాటలు తిట్టి, చేతులతో,లాటితో కొట్టిన బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రెంజల్ మండలం ధూపల్లి గ్రామానికి చెందిన బోయి భాగ్య అనే మహిళ సోమవారం నిజామాబాద్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా భాగ్య మాట్లాడుతూ...ఈనెల 13వ తేదిన మధ్యాహ్నం సమయంలో ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి జాతరకు నా కుమారుడితో వెళ్లానన్నారు.దేవుని దర్శనం అనంతరం నా కుమారుడు నితిన్(8) కొరకు బెల్ట్ కొనడానికినా పర్సు తీద్దామని చూడగా పర్సు లేదని,ఎక్కడో పడిపోయిందన్నారు.నాపర్సులో ఆధార్ కార్డు, రూ.300/-లు, ఇంటి తాళం ఉందని,నాకు బాధగా అనిపించి గుడి దగ్గరలో ఏడ్చుకుంటూ ఉండగా అక్కడ ఉన్న పోలీసు వారు నావద్దకు వచ్చి ఏమి జరుగిందని నాతో మాట్లాడుతుండగా అంతలోనే బోధన్ సిఐ విజయ్ బాబు నావద్దకు వచ్చి నన్ను ఏ విషయం అడుగకుండా ఇక్కడ ఎందుకు గొడవ చేస్తున్నావంటూ క్వాటర్ తాగి వచ్చినావే,ఇక్కడికి ఎందుకు వచ్చినవే, ఇక్కడినుండి దొబ్బేయ్యి అంటూ ఒక మహిళనని చూడకుండా తిట్టి అవమానించాడన్నారు.నేను అతనితో నా పర్సు పోయింది సారు అని చెప్పినా వినకుండా సీఐ నా పిరుదులపైన, తొడలమీద లాటి తో గట్టిగా కొట్టారన్నారు.చేతులతో పట్టుకొని తోసివేసే ప్రయత్నం చేశారన్నారు. నాకుమారుడు గట్టిగా కేకలు వేస్తే నా కొడుకును బెదిరించాడన్నారు.ఈ సంఘటన న్యూస్ మరుసటి రోజున పలు తెలుగు పత్రికలలో ప్రచురితమైనవన్నారు.జాతరలో అందరు చూస్తుండగా ఒక మహిళనని చూడకుండా నన్ను ఇష్టం వచ్చినట్లు బూతు మాటలు తిట్టి, లాటితో నన్ను గట్టిగా కొట్టి, నాపై అనుచిత వాఖ్యలు చేసి మమ్మల్ని బెదిరించిన బోధన్ రూరల్ సి.ఐ విజయ్ బాబుపై చట్టపరంగా, శాఖపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరుతూ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు.

## కొట్టి చంపిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



లక్ష్మపురం అనూషను కొట్టిచంపి ఉరి వేసిన వినోద్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘ సభ్యులు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డికి సోమవారం వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ... ధర్పల్లికి చెందిన వినోద్ రెడ్డి అనూషను ప్రేమించి పెళ్లి చేసుకున్నారన్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారని, అనూషను ఆమె భర్త వినోద్ రెడ్డి కొట్టి చంపారని, ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారన్నారు.వినోద్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎడపల్లి మండల తెలంగాణ ముదిరాజ్ సంఘ సభ్యులు వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సున్నపు ఒడ్డన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి రాజు, గండి మనోజ్ కుమార్, పెసరి ఆంజనేయులు,అశోక్, తదితరులు ఉన్నారు.

## 19న దివ్యాంగులకు సహాయకంగా ఉపకరణాల కొరకు క్యాంపు నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీలో అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు, సహాయక పరికరాలు గుర్తింపు కొరకు బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళాభవనంలో ఫిబ్రవరి 19న క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సోమవారం ప్రకటనలో తెలిపారు. శారీరక దివ్యంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్, చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిల్లు, చెవిటి, మూగ దివ్యాంగులకు చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు, మానసిక దివ్యాంగులకు ఎంఎస్ఐఈడి కిట్ లేదా ఎంఆర్కిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందడానికి 80 శాతం శారీరక వికలాంగత్వం చేతులు బాగుండి కాలు వికలాంగత్వం కలిగి ఉన్న దివ్యాంగులకు మాత్రమే అని తెలిపారు. మిగిలిన 40 శాతం శారీరక అంగవైకల్యం కలిగిన వారికి ఉపకరణాలు, సహాయక ఉపకారణాలు పొందుటకు అర్హులని తెలిపారు. క్యాంపుకు వచ్చే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ తీసుకొని రావాలని, సదరం సర్టిఫికెట్ లేకపోతే ఫిజిషియన్ ధ్రువీకరించిన ధృవపాత్రము అదేవిధంగా యుడిఐడి కార్డు, రేషన్ కార్డ్, ఆహార భద్రత కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి సంబంధిత ధృవపత్రాలతో హాజరుకావాలని సూచించారు. అర్హులైన దివ్యాంగులందరు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీ కంఠమైశ్వర స్వామి సూరమాంబ దర్శనం చేసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక శ్రీ కంఠమైశ్వర స్వామి సూరమాంబ బోనాల ఉత్సవాలకు విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు పానుగుల శంకరయ్య. కర్నాటి సత్తయ్య. బొల్లపెల్లి వెంకటేష్. బొల్లపల్లి రాధాకృష్ణ. కర్నాటి సైదులు. దొంతగాని అమరేందర్. రేలగడ్డ రాకేష్. కర్నాటి యాదయ్య. కర్నాటి కర్నాటి శ్రవణ్. కర్నాటి నరేష్. కర్నాటి లింగస్వామి. ఆడెపు సురేష్. గంగాధర్ స్వామి. బయ్య రమేష్. వర్కాల వెంకటేశు. కర్నాటి బాలరాజు. బొల్లపల్లి కరుణాకర్. రేలగడ్డ శంకరయ్య. బొల్లపల్లి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

## చెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కిడ్జి ఎలిమెంటరీ పాఠశాలలో ఫిబ్రవరి 22న చెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని చదరంగం అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్ జనార్ధన్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మార్చి 1 నుండి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని చదరంగం క్రీడాకారులకు నూతనంగా ఏర్పాటు చేయబోయే కిడ్జి చెస్ అకాడమీ ద్వారా అండర్ - 7 నుండి అండర్ - 15 వరకు ఓపెనింగ్ లతో కూడిన చెస్ కోచింగ్ ఇవ్వడం గురించి చర్చించడం జరుగుతుందన్నారు.

## అభివృద్ధి పనులు సక్రమంగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు సక్రమంగా నిర్వహించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సూచించారు. సోమవారం ఆయన పట్టణంలోని శ్రీపతి నగర్ ఏరియాలోని స్టేషన్ రోడ్ లో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించి, పలు సూచనలు ,సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వారికే కంపెనీలో చోటు

### రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి

### లక్ష్యాల సాధనలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి

### సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




సింగరేణి సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని, ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని, అలసత్వం ప్రదర్శించే వారికి కంపెనీలో స్థానం ఉండదని సిఎండి ఎన్ బలరామ్ స్పష్టం చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జిఎం లు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జిఎం తో ముఖాముఖి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని, రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అదేవిధంగా 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలని సూచించారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జిఎం లకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కార్మికుల సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.

సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జిఎం లు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతో పాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడంతో ఉత్పత్తికి దోహదపడవచ్చునని తెలిపారు.ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ, సంస్థను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు ఖచ్చితంగా పనిచేస్తూ, బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా, లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారాయణ, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్వీ సూర్యనారాయణ, పి అండ్ పి డైరెక్టర్ కె వేంకటేశ్వర్లు, ఫారెస్ట్రీ అడ్వైజర్ మోహన్ పర్గేన్, కో ఆర్డినేషన్ జిఎం ఎస్డీఎం సుభానీ, సిపిపి జిఎం మనోహర్, మార్కెటింగ్ జిఎం డి రవి ప్రసాద్, అన్ని ఏరియాల జిఎం లు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999